**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ.31.05.2025** **సమయం.18.10 గంటలు**

**<u>ముఖ్యాంశాలు</u>**

1. జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు.
2. ఆపరేషన్ సిందూర్ ను కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేయడం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.
3. నిర్ణీత కాలవ్యవధిలో గోశాలలు నెలకొల్పేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయడానికి ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
4. మిస్ వరల్డ్ 2025 ఫైనల్స్ ఈ సాయంత్రం హైదరాబాద్ లో కనుల పండువగా జరగనున్నాయి
5. రాష్ట్రవ్యాప్తంగా నైరుతి రుతుపవనాల ప్రభావంతో వచ్చే రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

-----------------------

**DAY**

జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరిగే ప్రధాన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు అన్ని జిల్లా కేంద్రాల్లో ఉత్సవాల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పలు కొత్త పథకాలు ప్రకటించే అవకాశం ఉంది. మిషన్ 26 రోజుల కింద రాజీవ్ యువ వికాసం, గ్రామ పంచాయతీ అధికారుల నియామకం,

ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ప్రారంభోత్సవం వంటివి ఉండవచ్చని తెలుస్తోంది. భూ సంబంధమైన సమస్యల పరిష్కానికి మూడో తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు జరుగుతాయి.

DESK

---------------------

UTTAM

ఆపరేషన్ సిందూర్ ను కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేయడం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ ఆయన యుద్ధానికి సంబంధించిన అంశాలు విజయాలైనా, పరాజయాలైనా ప్రజలకు పారదర్శకంగా అందించాలని అన్నారు. రక్షణ దళాల అధిపతి ఒక ఇంటర్వ్యూలో రఫెల్ యుద్ధ విమానాలు సైతం కూలిపోయాయని అన్నారని, అలాంటి వ్యక్తిని కూడా జాతి వ్యతిరేకి అంటారా అని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్ లో మన దేశానికి చెందిన ఎన్ని యుద్ధ విమానాలు కూలిపోయింది ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. నిర్ధిష్ట కాల పరిమితిలో యుద్ధ విమానాలను, ఆయుధాలను సైన్యానికి అందించే విధంగా చూడాలని ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

DESK

--------------------

BANDI SANJAY

ఆపరేషన్ సిందూర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు భారత సైన్యం ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసెలా ఉన్నాయని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటన సందర్బంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ... ఆపరేషన్ సిందూర్ సందర్బంలో ముఖ్యమంత్రి - ఇందిరా గాంధీ ప్రస్తావన తేవడం సమంజసం కాదని, ఇందిరా గాంధీ హయాంలో యుద్ధం జరిగితే పాక్ ఆక్రమిత కశ్మీర్ ను ఎందుకు స్వాధీనం చేసుకోలేకపోయారని ప్రశ్నించారు. అమెరికా దాడుల్లో ఒసామా బిన్ లాడెన్ ను పట్టుకోవడానికి

పదేళ్లు పట్టిందని, కానీ పహల్గాం ఘటన జరిగిన రోజుల వ్యవధిలోనే భారత సైన్యం పాక్ భూభాగంలోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసిందని సంజయ్ అన్నారు.

**DESK**

------------------

**CM**

రాష్ట్రవ్యాప్తంగా గోశాలల నిర్వహణ, అబివృద్ధి అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. నిర్ణీత కాలవ్యవధిలో గోశాలల నెలకొల్పేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయడానికి ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటు చేయాలని కూడా ఈ సమావేశంలో ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. గోవుల సంరక్షణకు వాటి నిర్వహణకు తగినంత స్థలం, పరిసరాలు ఉండేలా చూడాలని సూచించారు. మొదటి దశలో పశు సంవర్ధక, వ్యవసాయ విశ్వ విద్యాలయాలు, అనుబంధ కళాశాలలు, దేవాలయాల స్థలాల్లో గోశాలల ఏర్పాటు చేయాలని కోరారు. ఒక్కొ గోశాలకు కనీసం 50 ఎకరాల స్థలం ఉండాలని, ఇందు కోసం వెంటనే తగిన స్థలాలు గుర్తించాలని రేవంత్ రెడ్డి అన్నారు.

**DESK**

-----------------------

**<u>BHATTI</u>**

గిరిజనలకు ఉప ప్రణాళిక కింద 17 వేల 169 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, గతంలో ఖర్చు కానీ 1296 కోట్ల రూపాయలను దీనికే ఖర్చు చేయడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కిన్నెరసానిలో జరిగిన ఆదివాసి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం పథకం కింద గిరిజనుల కోసం ప్రత్యేకంగా వెయ్యి కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. గిరిజనులు

స్వావలంభనతో జీవించే విధంగా ఇందిరా సౌర గిరిజల వికాస పథకం ద్వారా 6 లక్షల 70 వేల ఎకరాలను 12 వేల 500 కోట్ల రూపాయలతో సాగులోకి తెస్తామని ఆయన చెప్పారు. గిరిజనుల ఆత్మ గౌరవం హక్కుల పరిరక్షణ కోసం నల్లమల డిక్లరేషన్ ప్రకటించామని వివరించారు.

కొత్తగూడెంలో భట్టి విక్రమార్క సింగరేణి ప్రాంత జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని వర్క్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రమాదవశాత్తు సింగరేణి కార్మికులు మరణిస్తే ప్రమాద బీమా ద్వారా కోటి రూపాయల పరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకాల కింద ఉద్యోగం ఇస్తామని భట్టి విక్రమార్క చెప్పారు. గత 30 ఏళ్ల కాలంలో కొత్త గనుల ద్వారా 22 మిలియన్ టన్నుల బొగ్గు వెలికితీయడం జరిగిందని వివరించారు.

-------------------------

**MAOISTS**

8 మంది మావోయిస్టులు ఈ రోజు ములుగు ఎస్పీ డాక్టర్ శబరీష్ ముందు లొంగిపోయారు. వారిలో ఒకరు పార్టీ డివిజనల్ కమిటీ సభ్యుడు కాగా ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు, ముగ్గురు పార్టీ సభ్యులు, ఇద్దరు ఏరియా మిలీషియా సభ్యులు ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

-------------------------

**MISS WORLD**

మిస్ వరల్డ్ 2025 ఫైనల్స్ ఈ సాయంత్రం హైదరాబాద్ లో కొద్దిసేపటి క్రితం ప్రారంభమైంది. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు పలు రకాలైన సవాళ్లను గురించి తెలంగాణలో గత నెల రోజులుగా జరుగుతున్న ఈవెంట్స్ లో 108 మంది మిస్ వరల్డ్ పోటీదారులు పాల్గొంటున్నారు. నాలుగు కాంటినెంట్ గ్రూపుల్లో నుంచి ఒక్కొక్కరు చొప్పున 10 మందిని క్వార్టర్ ఫైనల్స్ కు ఎంపిక చేశారు. మొత్తం 40 మంది పోటీలో ఉన్నారు. కాగా 40 మందిలో మరో నలుగురు మల్టీ మీడియా ఛాలెంజ్ నుంచి చోటు సంపాదించుకున్నారు. దీంతో

మొత్తం ఫైనలిస్టుల సంఖ్య 16కు చేరింది. మిగతా 24 మంది పోటీదారులను న్యాయనిర్ణేతలు ఈ రోజు ఎంపిక చేస్తారు.

---------------------------

## SEETHAKKA

నకిలీ విత్తనాలు విక్రయించడం ద్వారా రైతులను మోసం చేసే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఇంఛార్జ్ మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈ రోజు మంచిర్యాలలో జరిగిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సమావేశంలో మంత్రి ధాన్యం సేకరణ ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి, ఖరీఫ్ పంటల సంసిద్ధత వంటి అంశాలపై సమీక్షించారు. అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. భూభారతి చట్టం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సీతక్క అన్నారు.

------------------------

## DGP

కల్తీ విత్తనాలు పురుగు మందులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీజీపీ డాక్టర్ జితేందర్ హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడినట్లు తేలితే పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని అన్నారు. ఇటీవల దాడుల్లో వికారాబాద్, గద్వాల, రాచకొండ, వరంగల్, రామగుండం తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున కల్తీ విత్తనాలు అక్రమంగా తయారు చేసిన పురుగు మందులు స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ తెలిపారు.

--------------------------

## KODANDA REDDY

కేంద్ర ప్రభుత్వం పామాయిల్ దిగుమతి సుంకం తగ్గించడం పట్ల తెలంగాణ రైతు సంఘం అధ్యక్షుడు కోదండ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీని వల్ల రాష్ట్ర రైతాంగానికి నష్టం కలుగుతుందని అన్నారు.

**VEMULAWADA**

**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవాలయంలో కోడెల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆలయ అధికారులను ఆదేశించారు.**

-----------------------

**WEATHER**

**నైరుతి రుతు పవనాలు రాష్ట్రమంతటికి విస్తరించాయి. రాష్ట్రంలో వచ్చే రెండు రోజులు ఒక మాదిరి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.**

-----------------------